# క్రీస్తును పోలిన బోధన యొక్క సమీక్ష

యేసు క్రీస్తుపై కేంద్రీకరించండి

| మీరు ఏమి బోధిస్తున్నప్పటికీ యేసు క్రీస్తు గురించి బోధించండి | అభ్యాసకులు యేసు క్రీస్తు యొద్దకు వచ్చుటకు సహాయము చేయండి |
|---|---|
| యేసు క్రీస్తు యొక్క మాదిరిని నొక్కి చెప్పండి | వారి జీవితాలలో ప్రభువు యొక్క ప్రేమ, శక్తి మరియు దయను గుర్తించుటకు అభ్యాసకులకు సహాయము చేయండి |
| యేసు క్రీస్తు యొక్క బిరుదులు, పాత్రలు మరియు లక్షణాల గురించి బోధించండి | పరలోక తండ్రి మరియు యేసు క్రీస్తుతో వారి సంబంధాన్ని బలోపేతం చేసుకొనుటకు అభ్యాసకులకు సహాయము చేయండి |
| యేసు క్రీస్తు గురించి సాక్ష్యమిచ్చే చిహ్నాల కొరకు చూడండి | ఉద్దేశపూర్వకంగా యేసు క్రీస్తు వలె ఎక్కువగా ఉండుటకు కృషి చేయడంలో అభ్యాసకులకు సహాయము చేయండి |

క్రీస్తును పోలిన బోధన యొక్క సూత్రాలు

| మీరు బోధించే వారిని ప్రేమించండి | ఆత్మచేత బోధించండి | సిద్ధాంతాన్ని బోధించండి | శ్రద్ధగల అభ్యాసాన్ని ఆహ్వానించండి |
|---|---|---|---|
| దేవుడు అభ్యాసకులను చూసే విధంగా మీరూ చూడండి. | ఆత్మీయంగా మిమ్మల్ని మీరు సిద్ధం చేసుకోండి. | మీ అంతట మీరు యేసు క్రీస్తు సిద్ధాంతాన్ని తెలుసుకోండి. | అభ్యాసకులు తమ అభ్యాసానికి బాధ్యత వహించడంలో సహాయపడండి. |
| వారిని తెలుసుకొనుటకు ప్రయత్నించండి— వారి పరిస్థితులు, అవసరాలు మరియు బలాలు అర్థం చేసుకోండి. | అభ్యాసకుల అవసరాలకు సంబంధించిన ఆత్మీయ ప్రేరేపణలకు స్పందించుటకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండండి. | లేఖనాల నుండి మరియు కడవరి దిన ప్రవక్తల మాటల నుండి బోధించండి. | అనుదినము సువార్తను అధ్యయనం చేయడం ద్వారా రక్షకుని గురించి తెలుసుకునేలా అభ్యాసకులను ప్రోత్సహించండి. |
| వారి కోసం పేరు పేరున ప్రార్థించండి. | అభ్యాసకులు పరిశుద్ధాత్మ చేత బోధించబడే పరిస్థితులను మరియు అవకాశాలను సృష్టించండి. | లేఖనాలలోని సత్యాలను వెదకుటకు, గుర్తించుటకు మరియు అర్థం చేసుకొనుటకు అభ్యాసకులకు సహాయం చేయండి. | నేర్చుకొనుటకు సిద్ధపడమని అభ్యాసకులను ఆహ్వానించండి. |
| అందరూ గౌరవించబడేలా మరియు వారి సహకారం విలువైనదని తెలుసుకొనేలా సురక్షితమైన వాతావరణాన్ని సృష్టించండి. | వ్యక్తిగత బయల్పాటును వెదకుటకు, గుర్తించుటకు మరియు దానిపై పనిచేయుటకు అభ్యాసకులకు సహాయపడండి. | పరివర్తనకు దారితీసే సత్యాలపై దృష్టి పెట్టండి మరియు యేసు క్రీస్తుపై విశ్వాసాన్ని పెంపొందించుకోండి. | వారు నేర్చుకుంటున్న సత్యాలను పంచుకునేలా అభ్యాసకులను ప్రోత్సహించండి. |
| మీ ప్రేమను వ్యక్తపరచడానికి తగిన మార్గాలను కనుగొనండి. | తరచుగా సాక్ష్యం చెప్పండి మరియు వారి మనోభావాలను, అనుభవాలను, సాక్ష్యాలను పంచుకోమని అభ్యాసకులను ఆహ్వానించండి. | యేసు క్రీస్తు యొక్క సిద్ధాంతంలో వ్యక్తిగత ఔచిత్యాన్ని కనుగొనుటకు అభ్యాసకులకు సహాయపడండి. | వారు నేర్చుకుంటున్న వాటిని జీవించడానికి అభ్యాసకులను ఆహ్వానించండి. |